

# మూసీ వెంట సీఎం పాద యాత్ర!

హైదరాబాద్: మూసీ పరిస్థితిని ప్రజలకు వివరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 8న పాదయాత్ర చేయనున్నారు. వలిగొండ-బీనగర్ మధ్య ఆరు కిలోమీటర్ల మేర మేర మూసీ మూనీ వెంటనడుస్తూ అక్కడి కాలుష్యం పరి స్థితిని ప్రజలకు వివరించనున్నారు. మూసీ పునరు జ్జీవాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇందుకోసం ఇటీవలే మంత్రులు పొంగులేటి, పొన్నం, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, హైదరాబాద్ నగర్ మేయర్ తో కూడా పలువురు ప్రజాప్రతినిధులతోకూడిన బృందాన్ని సియోల్ పంపారు. అక్కడ సిటీ మధ్యలో ప్రవహించే నదిని ఎలా పునరుద్ధరించారో చూసి అధ్యయనం చేసి వచ్చింది. తొలి దఫాలో 21 కిలో మీటర్ల మేర మూసీ నదిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అనంతగిరి కొండల్లో పుట్టిన మూసీ నది హైదరాబాద్ లోని మురికి నీరు, ఫ్యాక్టరీల వ్యర్థాలను కలుపుకొని అధ్వాన స్థితిలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోకి ప్రవేశిస్తుంది. కాలుష్యంతో కూడిన ఆ నీటి కారణంగా పరీవా హక ప్రాంతంలో పంటలు కూడా పండని దుస్థితి ఏర్పడిందని పలుమార్లు సీఎం చెప్పారు. పశువుల పాలు కూడా ఎర్రగా వస్తున్నాయని స్థానిక నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. దీనిపై బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న రాజకీయ విమర్శలను తిప్పికొట్టేం దుకు, ప్రజలకు వాస్తవ పరిస్థితిని, ఉమ్మడి నల్లగొండ జిల్లా వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను విడమర్చి చెప్పేందుకు సీఎం సిద్ధమయ్యారు. మూసీ పునరుద్ధరణ తర్వాత మల్లన్న సాగర్ నుంచి నీటిని తీసుకొచ్చి నింపి స్వచ్ఛమైన నీటిని నదిలో పారించాల నే నేతలంప తలంపుతో ఉన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మూసీ పునరుజ్జీవం అవశ్యకత ను ప్రజలకు వివరించేందుకు ఈ నెల 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ బాట పట్టనున్నారు.



## 8 న సీఎం యాదాద్రి పర్యటన.. ఏర్పాట్లలో పార్టీ శ్రేణులు..

జనపదం, యాదాద్రి: ఈ నెల 8న మూసీ వెంట రేవంత్ రెడ్డి యాదాద్రిలో పర్యటించనున్నారు. అక్కడ నుంచి పాదయాత్ర చేపట్టనున్నారు. అదే రోజు సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు కావడంతో కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లనున్నారు. మొదట యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహస్వామిని వారిని దర్శించుకోని మొక్కులు చెల్లించుకోనున్నారు. అలాగే మంచి నీటి సరఫరా పంపిణీ పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ మేరకు భువనగిరి నియోజకవర్గం వలిగొండ మండలం సంగెం గ్రామంలో మూసీ వెంట పాదయాత్ర చేయనున్నట్టు పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ మేరకు సీఎం పర్యటనపై సోమవారం హైదరాబాద్ లో మూసీ పరివాహక ప్రాంత ఎంపీ, ఎమ్మెల్యేలు వివరాలు వెల్లడించారు.


# జనపదం

J A N A P A D H A M

6 PM మాపటేళ్ళి వార్తలు

హైదరాబాద్ | సోమవారం 04 నవంబర్ 2024 | తెలుగు దినపత్రిక








## మాజీ సర్పంచుల అరెస్టు దుర్మార్గం

**కేంద్ర మంత్రి బండి సంజయ్**



జనపదం, హైదరాబాద్ సిటీ: సర్పంచ్ లు అప్పుల పాలవ్వ డానికి కారకులు బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీ లే అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ దుయ్యబట్టారు. అధి కారంలోకి రాగానే పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తామని మాట తప్పిన కాంగ్రెస్, పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాది కాలంగా అడిగినా ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. పైగా సమస్యను పరిష్కరించకుండా పోలీసులతో అణగదొక్కాలని చూడడం దుర్మార్గం అన్నారు. కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ పార్టీ లకు మాజీ సర్పంచుల కుంటుంబాల ఉసురు తగులుతుందని, అరెస్ట్ చేసిన సర్పంచ్ లను వెంటనే విడుదల చేయాలని సంజయ్ డిమాండ్ చేశారు.



## వరంగల్ సదర్ సమ్మేళనం విజయవంతం చేయండి..

- మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్

జనపదం, హనుమకొండ : ఈ నెల 6 తేదీన హనుమకొండ నగరంలో జరిగే గోకుల్ సదర్ సమ్మేళనం కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని మాజీ కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ గోకుల్ నగర్ జంక్షన్ పరిధిలోని ఏంఆర్ సీబీ బ్యాంకెట్ హాల్ లో బంక సంపత్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 6 తేదీన సాయంత్రం హనుమకొండలోని గోకుల్ నగర్ ఓల్డ్ బస్ డిపో రోడ్డు లోని గోకుల్ సదర్ సమ్మేళన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. యావత్ తెలంగాణ యాదవ ప్రతి ష్టాత్మక సదర్ సమ్మేళనం రాజకీయం, కుల మతాలకు అతీతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. సమ్మేళనం కార్యక్రమాన్ని నగరంలో మొదటిసారిగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్ర మానికి ఎంపీ అనిల్ యాదవ్, లడ్డు యాదవ్, సినీ ప్రముఖులు, పలువురు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో యాదవ సంస్కృతి, ఆటలు, పాటలు, నృత్యాలు ఉంటాయని కార్యక్రమాన్ని విజ యవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం సదర్ సమ్మేళనం కార్యక్రమాన్ని రెట్టింపు చేస్తామని అన్ని జిల్లాల నుండి పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం లో జక్కుల రవీందర్ యాదవ్, షైన్ కాలేజీ గ్రూప్స్ చైర్మన్ ముగుల కుమార్ యాదవ్, గర్రబోయిన రాజయ్య యాదవ్, చల్ల రాజు యాదవ్, వెంకన్న యాదవ్, బొంగు రాజు యాదవ్, బంక సతీష్ యాదవ్, ఎల్లవుల సతీష్ యాదవ్, బుట్టి శ్యామ్ యాదవ్, రాజేందర్ యాదవ్, సిద్ది రాజ్ యాదవ్, వేల్పుల బిక్షపతి యాదవ్, తది తరులు పాల్గొన్నారు.





# సర్పంచ్ లపై సర్కారు పగ

## ధర్నాలో బైటాయించిన మాజీ మంత్రి హరీష్

**నిరసనలు తెలిపే హక్కు కూడాలేదా...**

**సర్పంచ్ లకు శిక్ష లెందుకో సర్కార్ చెప్పాలి..**

**పుట్టెడు అప్పుల్లో ఉన్న ప్రజాసేవకులను ఆదుకోవాలి..**

**మాజీ మంత్రి హరీష్ రావు**

**తిరుమలగిరి పోలీస్ స్టేషన్ లో బాధితులకు పరామర్శ..**

**జనపదం, హైదరాబాద్ సిటీ:**

రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులు ఛలో హైదరాబాద్ కు పిలుపునిస్తే,వారిని ఎక్కడిక్కడ అరెస్టులు చేసి నిర్బంధిం చడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఇలాంటి విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాస్వామ్య దేశంలో కనీసం నిరసనలు తెలిపే హక్కు కూడా లేకుండా వ్యవహరిస్తున్న ప్రభుత్వ దమనకాండను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అర్ధరాత్రి దొంగలను, టెర్రరిస్టులను అరెస్టు చేసినట్టు మాజీ సర్పంచ్ లను అరెస్ట్ చేయడం హేయం అన్నారు. ఈ మేరకు తిరు మలగిరి పోలీసు స్టేషన్ లో అరెస్ట్ అయిన మాజీ సర్పంచ్ లను ఆయన పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా సేవకు భార్య పిల్లలపై బంగారం, ఇతర ఆస్తులను అమ్మిలేదంటే తాకట్టు పెట్టి గ్రామ అభివృద్దికి పాటుపడిన సర్పంచ్ అరెస్ట్ ఏ మాత్రం సరికాదన్నారు. గతంలో కూడా ఇలాంటి చర్యలు జరిగాయన్నారు. సర్పంచుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న దని విమర్శించారు. అప్పులు చేసి, భార్య పిల్లల మీద బంగారం అమ్మి పనులు చేసామని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచులు అడిగితే ఈ ప్రభుత్వం మొద్దునిద్ర నటిస్తున్నదని దుయ్యబట్టారు.కేసీఆర్ నాయకత్వంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ఎంతో కృషి చేశారని, ఉత్తమమైన గ్రామాలకు తెలంగాణ కేరాఫ్ అడ్రస్ గా నిలిచిందంటే, ప్రధాని అవార్డులు, పంచాయతీ అవార్డులు సాధించిందంటే అందులో సర్పంచుల పాత్ర ఎంతో కీలకమో తెలుసుకోవాలన్నారు. మంచి పనులు చేసిన సర్పంచులకు ఎందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శిక్ష వేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు.

**వారికి ఒకే.. వీరికే ఎందుకు శిక్ష..**

ప్రభుత్వం బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తోందని, వందల కోట్ల ఒక్క ఉదుటున ఇచ్చేస్తుందని, కానీ పేద సర్పంచులు పనులు చేసిన పాపానికి శిక్ష అనుభవించాల్నా అని నిలదీశారు. ప్రభుత్వం వచ్చి 10 నెలలు దాటింది పది లక్షల బిల్లులు కూడా వారికి చెల్లించకపోవడం విడ్డూరం అన్నారు. తమ గోడును ఇప్పటికే నాలుగైదు సార్లు హైదరాబాద్ కు వచ్చి మొరపెట్టుకున్నారని అయినా స్పందన లేదన్నారు. ముఖ్యమంత్రి లేదా పంచాయతీ శాఖ మంత్రి సర్పంచులను చర్చలకు పిలవండి,వెంటనే వారి పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. లక్షా 50వేల కోట్లతో మూసీ బాగు చేస్తా అంటున్నారుగానీ గ్రామాలను ఎంతో అభివృద్ధి చేసిన సర్పంచులకు ఎందుకు శిక్ష వేస్తున్నార న్నారు. సర్పంచుల సమస్యల కు అరెస్టులు పరిష్కారం కాదని, సర్పంచుల ఫోన్లు గుంజుకొని టెర్రరిస్టుల లెక్క పోలీసు స్టేషన్లకు తీసుకుపోతారా అని నిలదీశారు.

**మద్దతుగా వస్తే అరెస్టులేనా..**

సర్పంచ్ లకు తాము మద్దతుగా వారి బాధలు తెలుసుకోవడానికి వస్తే తమను కూడా డీసీఎంలలో ఎక్కించి తరలించడం ఎంతవరకు సమంజసమో ప్రభుత్వ పెద్దలకే తెలియాలన్నారు. గ్రామానికి ఏదైనా చేయాలని, సర్కార్ నుంచి సహకారం లేకున్నా పాపం భార్య పిల్లల మీద బంగారం అమ్మి పనులు చేశారని వారి బాధతను పట్టించుకోవాలన్నారు. కనీసం ఎస్సీ, ఎస్టీ, బీసీలు కూడా మాజీ సర్పంచ్ ల గురించి భట్టి పట్టించుకోకపోవడంపై మరీ ఘోరం అన్నారు. నిన్న గాగ మొన్న బడా కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చారు మరీ మాజీ సర్పంచ్ ల పని తీరును మాత్రం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. వారికి కూడా బిల్లులు వెంటనే చెల్లిస్తే వేల కుటుంబాలు బతుకుజీవుడా అని బయటపపడుతాయన్నారు. ఇప్పటికే మాజీ సర్పంచ్ లు ఉన్న భూమి జాగ అమ్ముకుంటున్నారని, పలువురు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని, వారికి భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వెంటనే సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

# గిరిజన సంక్షేమమే లక్ష్యం..

- ఆణిముత్యాలను తయారు చేయాలి..
- జాతీయ, అంతర్జాతీయ స్థాయిక ఎదిగేలా సహకరించాలి..

: మంత్రి సీతక్క



**జనపదం, హైదరాబాద్ సిటీ:**

తాను ఏ శాఖలో ఉన్నా మనసు గిరిజన సంక్షేమం మీద ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. గిరిజన సంక్షేమం, విద్యావ్యవస్థలో సంస్కరణలు తదితరాలపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ మొత్తం ఇక్కడ సమావేశం కావటం అభినందనీయం అన్నారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే లక్ష్యాన్ని నిర్దేశించుకునేందుకు ఇక్కడ సమావేశమయ్యామన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ తన మనస్సు ఎప్పటికీ ఆదివాసి, గిరిజనులు, చెంచుల గురించి కొట్టుకుంటుందన్నారు. వారి సమస్యలను తెలుసుకునేందుకు అచ్చంపేట వంటి ప్రాంతాలకు వెళుతూ ఉంటానన్నారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి శ్రమించాలన్నారు. అందరిలో కెల్లా గిరిజనవిద్యార్థులను ముందంజలో నిలిపేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. తనది కూడా హాస్టల్ జీవితమే అని, చిన్నప్పుడు ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానన్నారు. గుడాలు, తండాలు, పెంటల నుంచి వచ్చిన పిల్లలు జాతీయ, అంతర్జాతీయ క్రీడ పోటీల్లో పథకాలు సాధిస్తున్నారని, గిరిజన విద్యార్థులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామని, మంచిగా పని చేసిన అధికారులను దేవుడు లాగా కొలుస్తారన్నారు. 16 ఇళ్ల తర్వాత కాస్మోటిక్ చార్జీలను మూడు రేట్లు పెంచామని, ఏడేళ్ల తర్వాత డైట్ చార్జీలను 40 శాతం పెంచామని, గత ప్రభుత్వం విద్య వ్యవస్థకు చేసేదేం లేదని, హాస్టళ్ల కోసం గతంలో కొనుగోలు చేసిన వస్తువులు సరిగా లేవన్నారు. ఐటీడీఏ పనితనాన్ని మెరుగుపరచాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం గిరిజనుల సంక్షేమం కోసం 17 వేల కోట్లు కేటాయించారని, సమగ్రంగా బడ్జెట్ను వినియోగించుకోవాలని సూచించారు.

# ఫోజులు ఫుల్.. పనులు నిల్..

- హామీల నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం..
- ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం రేవంత్ సర్కార్ కు ఉంది.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**జనపదం, హైదరాబాద్ సిటీ**

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి ఘోరంగా వైఫల్యం చెందిందని, కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు అమలయ్యే సంక్షే మ పథకాలను అటకెక్కించింద న్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలు, డిక్లరేషన్ ల పేరుతో భారత ప్రజలను గారడీ చేయాలని చూస్తుందని, హామీల పేరుతో ప్రజల ఓట్లను కాంగ్రెస్ దండుకుంటుందన్నారు. మరీ ఎక్కడికి పోయాయి ఆరు గ్యారంటీలనీ కర్ణాటక, తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగిన ఆర్థిక స్థితి గ్రహించకుండా అంతులేని, ఆచరణకు సాధ్యంకాని హామీలు ఇస్తుందని కాంగ్రెస్ తీరును దుయ్యబట్టారు. తెలంగాణలో అమలు అయ్యేది ఒక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కర్ణాటక రాష్ట్రం దివాలతీసే పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు.

**బుకాయింపు..**

అశోక్ నగర్ లో నిరుద్యోగ యువత ఆకలి కేకలను పోలీస్ లాఠీలతో అణిచి వేస్తున్నారని దుయ్యబట్టారు. 7 లక్షల కోట్లకు పైగా బీఆర్ఎస్ పార్టీ అప్పులు చేసి తెలంగాణ ప్రజలను దగా చేసిందని, బీఆర్ఎస్ కు కాంగ్రెస్ కు తేడా ఏంటో కాంగ్రెస్ నేతలు చెప్పాలన్నారు. అరకొర రుణమాఫీ చేసి పూర్తిగా చేసినట్లు అబద్ధాలు చెబుతుందని, వరంగల్ రైతు డిక్లరేషన్ లో 17పంటలకు ఐదు వందల బోనస్ ఇస్తామన్నారని, ఏ పంటకు బోనస్ ఇవ్వలేదన్నారు. సిగ్గు లేకుండా, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలు తెలంగాణలో 31వేల కోట్ల రుణమాఫీ జరిగిందని ప్రచారం చేస్తున్నారని, ఇంకా 16,41, 428మందికి రుణమాఫీ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి ఎంత రుణమాఫీ జరిగిందో ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు.

**ప్రచారంలో ఫుల్.. ఆచరణలో నిల్**

కాంగ్రెస్ సర్కార్ ప్రచారంలో ఫుల్ గా ఆచరణలో నిల్ మారిందన్నారు. మహిళలకు తులం బంగారం, స్కూటీలు ఎక్కడికిపోయాయన్నారు. రాష్ట్రంలో దళిత బంధు ఉందా.. ఎత్తేశారా అనే అనుమానం కలుగుతోందన్నారు. కొండంత హామీలు ఇచ్చి.. ఎలుకంత హామీలను కూడా అమలు చేయ లేదని, దేశానికి కాంగ్రెస్ పార్టీ శనిలా ఉందన్నారు. కులం, మతం పేరుతో ప్రజలను విభజిస్తుందని, మోదీ దేశ గౌరవాన్ని పెంచుతుంటే.. కాంగ్రెస్ దించే ప్రయత్నం చేస్తుందని దుయ్యబట్టారు. ఆఖరికి సైనికులను కూడా కులాల పేరుతో కాంగ్రెస్ పార్టీ విభజిస్తుందని, తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత సోనియా గాంధీ రెండో జన్మదినం రాబోతుందని, ఆ రోజైనా ఇచ్చిన హామీలను ఎప్పటి వరకు అమలు చేస్తారో చెబుతారా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ రాష్ట్రానికి వస్తున్న సందర్భంగా ఇచ్చిన హామీల అమలుపై స్పష్టం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు చివరి గింజ వరకు ధాన్యాన్ని కొంటుందని, తెలంగాణ ప్రభుత్వానికి కూడా కమిషన్ ఇస్తామన్నారు. బీఆర్ఎస్ కు భవిష్యత్తు లేదని, దాని పని అయిపోయిందన్నారు. మూసీ నీరు శుద్ధి చేసి నల్గొండ రైతులకు ఇవ్వాలని కోరుకుంటున్నామని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కులగణను తాము వ్యతిరేకించడం లేదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.